మాకున్న సమాచారం. ఈ విషయాలపై ఫోకస్ పెట్టి ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మేము ఎప్పుడూ మంచిని మంచే అన్నాము. మీరు కొన్ని మంచి కార్యక్రమాలు చేయబట్టే, మీ మాటలను ప్రజలు నమ్మి, మిమ్మల్ని రెండోసారి అధికారంలోకి తీసుకువచ్చారు. మేము నిర్మాణాత్మకంగా అభినందలు తెలియజేయడాన్ని కూడా తప్పు అంటే ఎలా? మిషన్ కాకతీయ విషయమై నేను, ఇదే సభలో టీఆర్ఎస్ పార్టీ సభ్యుల కంటే ముందుగా నా ఊరి చెరువుని బాగు చేయడం కోసం, నా ఒక నెల జీతాన్ని ఇచ్చాను. నిన్న ఆర్మీ రిలీఫ్ ఫండ్ కోసం కూడా నా ఒక నెల జీతాన్ని ఇచ్చాను. అనేక మంచి కార్యక్రమాలు చేశాను. 'అంతరాత్మ సాక్షి' గా మీరు చెప్పిన భాషను, ముఖ్యమంత్రి గారు చెప్పే మాటలు ఇంప్లిమెంట్ జరగాలని కోరుకుంటున్నాను. ఈ రాష్ట్ర అభివృద్ధికి, ఈరాష్ట్ర ప్రయోజనాలని కాపాడ్డానికి మీతో కలిసి వస్తాం, మీరేదైనా తప్పు చేస్తే మాత్రం వెంటాడుతాము.

**శ్రీ ఈటల రాజేందర్:-** అధ్యక్షా, బడ్జెట్‌లో విద్యకు 6.8 శాతం నిధులు కేటాయించామనేది సరికాదు, విద్యకు 10.25 శాతంగా ఇప్పుడు కేటాయింపులు ఉన్నాయి. రేపు పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టినప్పుడు, పద్దుల వారీగా ఎక్కడెక్కడ ఎంత కేటాయించామనేది బడ్జెట్ పుస్తకాల్లో చూసుకునే ఆస్కారం ఉంటుంది. ప్రస్తుతం మీరు చెబుతున్న ఈ విషయాలు ఎక్కడ చూసి చెబుతున్నారో నాకు తెలియదు. విద్య, వైద్య పరంగా అభివృద్ధి కాకపోతే తెలంగాణను గొప్పగా చూడలేమనేదే పెద్దలు కడియం శ్రీహరి గారు, నేను ఎప్పుడూ కలిసి మాట్లాడుకుంటామని, అదే మా భావన అని నిన్న చెప్పాను. ఈ రోజు కూడా అదే చెబుతున్నాను. పోయిన ఐదు సంవత్సరాలు జీవం, జీవిక గురించి చెప్పుకున్నాము. వైద్యానికి ఎన్ని డబ్బులు కేటాయించుకున్నాము, విద్యకు ఎన్ని డబ్బులు కేటాయించామనేది కాకుండా, ఈ 5 సంవత్సరాలు విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఉండే ఆస్కారం ఉంటుంది. కాబట్టి, ఈ రంగాలను ఎక్కడా కూడా నిర్లక్ష్యం చేయము. బడ్జెట్‌ని మొత్తం మార్చేస్తున్నారని గౌరవ సభ్యులు జాఫ్రీ గారు పదే పదే చెబుతున్నారు. విద్య, వైద్యం, ఉపాధి కల్పన కోసం నిధుల కేటాయింపులు లేకపోయినా అవసరమైతే మళ్లీ తీసుకుని రీఅప్రాప్రియేట్ చేసుకుని మీ అందరి ఆమోదం పొందే ప్రయత్నం చేస్తాము. నిధులు తక్కువగా ఉన్నాయనే భావన వ్యక్తం చేయరాదని, ఆ రంగాలపై మాకు కూడా కన్సర్న్ ఉందని మనవి చేస్తున్నారు.

**(L.A.Bill No.3 of 2019.)**

MR. CHAIRMAN:- The question is:-

"That the Telangana Appropriation (Vote-on-Account) Bill, 2019 (L.A. Bill No.3 of 2019) (As passed by the Telangana Legislative Assembly) be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 & 3, SCHEDULE CLAUSE-1, ENACTING FORMULA AND SHORT TITLE:**

MR. CHAIRMAN:- There are no amendments to Clauses 2 & 3, Schedule, Clause-1, Enacting Formula and Short Title and they are before the House.

The question is:

"That Clauses 2 & 3, Schedule Clause-1, Enacting Formula and Short Title do stand part of the Bill. "

(Pause)

The motion was adopted and Clauses 2 & 3, Schedule, Clause-1, Enacting Formula and Short Title were added to the Bill.

SRI EATALA RAJENDER (MINISTER FOR HEALTH, MEDICIAL AND FAMILY WELFARE) :- Sir, I beg to move:

"That the Telangana Appropriation (Vote-on-Account) Bill, 2019 (L.A.Bill No.3 of 2019) (As passed by the Telangana Legislative Assembly) be passed."

MR.CHAIRMAN:- Motion moved. The question is:

"That the Telangana Appropriation (Vote-on-Account) Bill, 2019 (L.A. Bill No.3 of 2019) (As passed by the Telangana Legislative Assembly) be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

**Telangana Appropriation Bill, 2019 (L.A. Bill No.4 of 2019)**

MR. CHAIRMAN:- The question is:

"That the Telangana Appropriation Bill, 2019 (L.A. Bill No.4 of 2019) (As passed by the Telangana Legislative Assembly) be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 & 3, SCHEDULE CLAUSE-1, ENACTING FORMULA AND SHORT TITLE:**

MR. CHAIRMAN:- There are no amendments to Clauses 2 & 3, Schedule, Clause-1, Enacting Formula and Short Title and they are before the House.

The question is:

"That Clauses 2 & 3, Schedule Clause-1, Enacting Formula and Short Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 & 3, Schedule, Clause-1, Enacting Formula and Short Title were added to the Bill.

SRI EATALA RAJENDER (MINISTER FOR HEALTH, MEDICIAL AND FAMILY WELFARE) :- Sir, I beg to move:

"That the Telangana Appropriation Bill, 2019 (L.A. Bill No.4 of 2019) (As passed by the Telangana Legislative Assembly) be passed."

MR.CHAIRMAN:- Motion moved. The question is:

"That the Telangana Appropriation Bill, 2019 (L.A. Bill No. 4 of 2019) (As passed by the Telangana Legislative Assembly) be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

**మిస్టర్ ఛైర్మన్:-** మిత్రులారా, 29.03.2019న నాతోబాటుగా, గౌరవనీయులు హోం శాఖ మంత్రి మహమ్మద్ మెహమూద్ అలీ గారు, గౌరవనీయులు ఎల్.ఒ.పి. అన్న మహమ్మద్ ఆలి షబ్బీర్ గారు, అన్న పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు, మిత్రుడు మహమ్మద్ సలీం గారు, శ్రీ సంతోష్‌కుమార్, శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, శ్రీ పూల రవీందర్ మరియు తేదీః 1.05.2019న నా మిత్రుడు ఎమ్.ఎస్. ప్రభాకర్ గార్లు శాసన పరిషత్తు సభ్యులుగా పదవీ విరమణ చేయబోతున్నారు. ఆరోజుల్లో ఈ సభ సమావేశంలో ఉండదు కాబట్టి మనందరికి ఇదే వీడ్కోలు సభగా భావించాల్సిందిగా మిమ్మల్ని కోరుతున్నాను.

శాసన కార్యనిర్వహణ పట్ల పూర్తి అవగాహన కలిగిన, అనుభవజ్ఞులైన వీరి పదవీ విరమణను చట్ట సభకు పెద్ద లోటుగా భావిస్తున్నాను. రాజకీయాలకతీతంగా ప్రజా సమస్యలపై వారు చేసిన ప్రసంగాలు ఎగువ సభ ఔన్నత్యాన్ని పెంపొందింప చేశాయి. వారికి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు వారు అధిరోహించగలరని నేను మీ అందరి పక్షాన ఆశిస్తున్నాను.

అదేవిధంగా తేదీః 02.07.2014న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి ఆశీస్సులతో రాష్ట్రంలో అత్యంత ఉన్నత చట్టసభ అయిన తెలంగాణ శాసన పరిషత్తుకు మొట్టమొదటి ఛైర్మన్‌గా వ్యవహరించే భాగ్యం మీఅందరి సహకారం వల్ల నాకు లభించింది. గౌరవ ముఖ్యమంత్రి గారికి ఈ సభ ద్వారా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వారు నాపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా ఈ సభను మీ అందరి సహాయ, సహకారాలతో సమర్థవంతంగా నిర్వహించాననే భావిస్తున్నాను.

ఈ సభ విషయంలో రాష్ట్ర మంత్రులతోబాటు మీరందరూ అందించిన సహాయ, సహకారాలకు తోడ్పాటుగా మీ అందరికి మనసారా మరొకసారి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. నేను మొట్టమొదటిసారిగా ఈసభకు వచ్చినప్పుడు, నేను తండ్రిగా భావించే డి. శ్రీనివాస్ గారు, ప్రతిపక్ష నాయకులుగా, పెద్దలు షబ్బీర్ ఆలి గారు, సుధాకర్ రెడ్డి గారు, జాఫ్రీ భాయ్‌గారు, బీజేపీ సభ్యులు, అధికార పార్టీ సభ్యులు ఇక్కడ ఉన్నారు. నేను ఉద్యోగ సంఘ